చిన్నకథ

"భార"

సెర్వర్ కేకలు వినిపిస్తూనే వేడు ఇద్దరకూ! రంగారావు. అద్దంలో అవునంచే తన ప్రతిబింబాన్ని తదేకంగా చూస్తూ తనలో తానే అనిర్వచనీయానందంలో మునిగి తేలుతున్నాడు. ఆది పొంగుదువారుతున్న సంతోషం గిమ్మటి శేఖరం నవ్వుతూ వున్నాడు!

సెర్వర్ మళ్ళీ కేకవేసి, మరో కేకకు సిద్ధంగా ఉన్నాడు.

ఇద్దరూ త్రుళ్ళివడి, 'రెండు కాపీ' కి ఆర్డర్ చేసారు!

"జీవిత—పోరాటంలో ఉండెడ్ సోల్జర్లు తయ్యాం! ఇంకా ఏముందీ సౌందర్యమూ, సుకుమారత్వమూ? ఆ దెవ్వుతో ఆపీసు పైళ్ళకు రంగరించి పురిమి పెట్టాంగా!" అన్నాడు విచారంగా కంటంపెట్టి రంగారావు!

"మెదడు ఏ పిచ్చితో పాడు చేసుకోకు అయనా!" అంటూ సన్నటి చిరునవ్వు పెదాల మీదకు ఆప్రయత్నంగా విసిరాడు శేఖరం.

"ఓ జోన్ బావ బావున్నా డబోయ్! నీవు మూడోవాడివి కదూ!

కొంటెగా మైళ్ళ వేగంతో తలలు ఆటు వేపుకు తిరిగాయి. పొడవుపాటి గెడ్డం, అందగాడు మోయవ గోళ్ళూ, లోతయిన నేత్రాలతో దేనికోసమో అన్వేషించే తృషిత్వమూ, కొంచెం మాసిపోయిన గుడ్డలతో అతడు మంచున్నాడు. గంభీరంగా శేఖరం కళ్ళల్లోకి చూసి నవ్వాడు.

వెర్వరు కాపీ తెచ్చి బల్లమీద పెట్టాడు. "ఓ! మీరా! కూర్చోండి" అంటూ శేఖరం కాపీ కప్పు అతని వేపుకు నెట్టాడు. సెర్వరు వేపుకు తిరిగి "ఏమయినా శే" అన్నాడు.

"ఏం తెమన్నాడు! స్వీట్!" చింతగా కొత్తయినవేవు చూస్తూ అడిగాడు సెర్వరు. శేఖర్ మౌనంగా తలవూపాడు. అతని మనస్సులోనే 'రామవరావు లేడూ!' అంటూ ప్రశ్నించుకున్నాడు. విజ్ఞానవు చిందుకుండలా కదలకుండా కూర్చున్న రామవరావు వేపు ఆశ్చర్యంగా మరోసారి చూడకవుండలేకపోయాడు. శేఖరం.

సెర్వర్తు స్వీటు తెచ్చి రామవరావు ముందు పెట్టి వెళ్ళిపోయాడు.

"ఇది ఎల్లా వుందో చెప్పగలవ?" అన్నాం పూర్తిచేయకుండానే సెర్వరు తెచ్చిన కాఫీ, తిండం మొదలెట్టాడు రామవరావు కొంత నిముషాలు గడపవిచ్చి, నోట్లోది నమలుతూనే, "నేను మరిచిపోలే దిదంతా! సాయిర్ తామెట్రిలో వస్తుంది! నీవు మరిచిపోయావ్ కదూ! కావాలంటే ఇంటికి రా! లిఖిస్తా! సరిగ్గా వదికొండు కొడతారే, నువ్ కొట్టేదే! గడియారం ముళ్లు కొడతాడీ! అప్పుడు వదివిమషాలు ఆగి వచ్చేయ్! జీవ్వం చేస్తాను!"

శేఖరం భారంగా నిట్టూర్పు విడదాడు ఎవళ్ళను కాలవేడిందుకో! అవిట్టూర్పు అతనికే తెలీదు! మాటదేంతూ మాటల్లేక, నన్నుజ్ఞుండి పలోక్తి హరించుకోబోయి నన్నుజుల్లా విట్టూర్పు విడిచాడు. అంతే! తనమీదనే ఖేదం తాలి!

రామవరావు స్వీటు ముగించాడు. సెర్వరు కారం తెచ్చేందుకు అలస్యం చేస్తున్నాడు. రామవరావు మాత్రం కాలాన్ని దుబారా చేయకుండా కాఫీ గుట గుట తాగాడు!

సెర్వరుకారం తెచ్చాడు. ఆ పళ్ళెం అందుకుంటూ అన్నాడు రామవరావు: "ఎప్పుడు ఏమోయ్? ఏది ముందయితే మందేమి!"

"ఏ! అంతా ఒకే చోటుకు వెళ్లాలని ఉందదే! తీయితే, నీవు రామగిరి వేపు ఎప్పుడూ వెళ్ళవే! వెళ్ళితే మటుకు జోన్ బావను అడిగానని చెప్పు! చెబుతావ్ కదూ?"

బదులు సమాధానానికి ఆసించి, విలవకుండానే గబగబా గెడ్డాంలోకి ప్రేళ్లు పొనిచ్చి తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు రామవరావు పెద్దపెద్ద అంగలు వేస్తూ.

రంగారావు ఉత్సాహంతో ఉక్కిరిబిక్కిరై పోతున్నాడు. కానీ తన మిత్రుడు ముఖంలో మాత్రం, ఆ ఉత్సాహం తాలూకు భావాలేవీ లేకపోయేసరికి సగం ఉత్సాహం ఏరు కారిపోయింది.

రెండు మూడు నిముషాలు ఓపిక పట్టుకుని ఉండి చివరకు "ఎవరూ! ఆయనా!" అన్నాడు. రంగారావు బాపిలోంచి అంచినట్లుగా!

"ఆయనా! రామవరావ్!" గంభీరంగా శేఖరం అన్నాడు. దానికి భాష్యం రంగారావు అర్థం చేసుకోలేదు. ఏదో ఖజిరీ చేస్తున్నట్లుగా మాత్రం అతని వేపు చూస్తూ గొంతు క్రింది అంచేసు బూన్ని కూర్చున్నాడు! కంట్లతోనే అర్థం కాలేదని చెబుతున్నాడు.

ఉన్నట్టుండి శేఖరం అన్నాడు: "అనరు, యా నివర్సిటీ కంటా మొదటి వాడుగా వచ్చాడు! అయితే ఏంలాభం? ఆ మస్తిష్క కర్మాగారంలో నిరంతరమూ అల్సా, పీటీ గాముల ప్రళయ తాండవం జరుగుతుంది. ఆయన తను నేర్చిన గణితశాస్త్రం మరచిపోలేదు గాబట్టే ఇల్లా అయ్యాడు. అందరూ మరచి పోతారు! రెవరెన్సులతో వచ్చి బోర్డు మీద రంగు రంగుల సుద్దముక్కలతో గీచి గ్రామఫోను పాటలు పాడి, దర్శం తీరిపోయిందని చేతిగుడ్డతో ముఖం అద్దుకుంటూ, వస్త్రకాలు చంకలో పెట్టుకుని తృప్తిగా వెళతారు అందరూ మరి రామవరావు నిద్రలోనూ మరచిపోలేక పోయాడు. గణితశాస్త్రం పిచ్చి వాడిగా మార్చింది. నిజంగా గణితం అతన్ని పిచ్చివాడిగా మార్చిందో లేక మరే దుర్భర పరిస్థితులు మార్చాయో ఎవళ్లు ఘట్టిగా చెబుతారులే!"

"అంటే!"

"ఏంలేదు! వాళ్ళిద్దరూ ఆమడ పిల్లలు! పెద్దాయనే రామవరావు. పిన్నప్పుడే ఆమె పిళ్ళను వదలి వెళ్ళి పోయింది! మేనమామల ఇంట్లో పెరిగాడు. వాళ్ళకు ఒకే ఒక అమ్మాయి ఉండేది. వాళ్ళిద్దరి బొమ్మల పెండ్లిప్పుడే, బాబుగా దాన్ని చూసిన పెద్దవాళ్ళు మనసా పెండ్లి మాటలు వలుకు అన్నారు.

ఆ తర్వాత చాలా రోజులకు రామవరావు తండ్రి రెండో పెండ్లి చేసుకున్నాడు. ఏళ్లై ఏండ్ల

'భార్గవ'

వృద్ధి జీవితంలో ఆయనకు వరుసు కోరికలు తొలకరించి ముద్దు మురిపాలకోసం కలవరించి పొయ్యాడు. దాంతో వాళ్ళ జీవితానికి హద్దు లేర్పడ్డాయి! పరిస్థితులు బలీయమైనాయి! లొంగక తప్పలేదు. కన్నతండ్రి ఆంక్షలు విధిస్తూండేవాడు. దానికితోడు, తలపు చెళ్ళాల బాటునుండి సాధింపులూ మూతి బిగింపులూ కొంచెం కొంచెం ఎక్కువయ్యాయి! తత్ఫలితం అక్కడనుండి బయటకు వచ్చేయ్యడం జరిగింది, అంటే మేనమామ ఇల్లే విలుకడి అయిందన్న మాట!

రామవరావు చదువు పొల్లు పాదులా పాకింది. తమ్ముడు యూనివర్సిటీ వాళ్ళకు రాజపోషకుడుగా తయారయ్యేసరికి, తప్పనివరిగా ఉద్యోగపర్వంలోకి ప్రవేశించాల్సి వచ్చింది.

రామవరావు అద్భుతమైన మేధావి! ట్యూషన్లు చెప్పి తన పైఖర్చులకు సంపాదించుకునేవాడు. వేడిసిళ్ల దన్నీళ్ళకు మల్లె మామగారి పాయం పొదువుగా వాడుకుంటూ, జీవితాన్ని అర్థం చేసుకున్న వేదాంతిలా విరాడింబరంగా. అతి స్వల్పంగా గడిపేవాడు కాలాన్ని. ఆయన దగ్గిరకు వచ్చేవాడు భోజనంకోసం! అప్పుడేమీ మిగిలిఉండేది కాదు! వంటవాడు ఏ రెండు చపాతీలో చేసి 'తినండి బాబూ' అంటూ నవ్వుకూ ఇచ్చేవాడు. అంతగా తిండి తింది! గణితమే తింది! తనే గణితం! గణితమే తను!

యూనివర్సిటీకి మొదటివాడుగా వచ్చాడు. లోతు కండ్లతో, బలహీనమైన శరీరంతో విజ్ఞానపు రాశిలా వచ్చాడు రామగిరికి! తండ్రి సంతోషపడ్డాడు. ఎంతయినా ఉన్నతుడయిన కొడుకును చూసి తండ్రి సంతోషపడతాడు కానీ, దుఃఖపడడుగా!

మరో సంవత్సరం, శరీరం బలహీనంగా ఉన్నందువల్ల ఉద్యోగం చెయ్యలేక పోయాడు. కానీ బలవంతంగా విద్యేయాళ్ళు, ఇంటర్ వాళ్ళు ట్యూషన్లు చెప్పమని వచ్చేవాళ్ళు! అతడు చెప్పేదేంది? అసలెందుకూ? మౌన గంభీరంగా ఉన్న శంకరావాడ్యుల ముందు కూర్చున్న వాళ్ళకు కలోమూ, కర్కశమూ అయిన వేదాంతోపవిషత్సారమంతా గంగా ప్రవాహంలా వాళ్ళ మీదకు దూకి వచ్చేదట! రామవరావు విషయమూ అంతే అయింది! వాళ్ళ ఆయన దగ్గిర రెండు గంటలు గడిపి వెళ్లేవాళ్ళు! నునిశితమైన మేధస్సుతో వారి సందేహాలు తీర్చేవాడు. అంతకన్నా ట్యూషను ఎందుకూ?

మామగారి ఋణమ తా అడా పైసలతో తీర్చివేశాడు. రామవరావు సంపాదించి ఇచ్చిన డబ్బుతోనే పెండ్లి చేశాడు. పెండ్లి వద్దంటూ చాలా దూరం చెప్పాడు నిజంగా ఆల్లాంటి వాళ్ళకు ఎందుకూ పెండ్లి! అదో దండుగ.

పెండ్లనేది ఇహలోకబంధనంగా వుంటుంది. వాళ్లు ఐహిక బంధనాలకు కట్టుపడతారు! నిరంతర స్వాప్నిక జగత్తులో కట్టుతిన్న గాలిపటాల్లాగా స్వేచ్ఛావాయనం సాగిస్తారు! వీళ్ళు జగత్తులోకి లౌకిక జీవితోదంతాలు తొంబడవు. జొన్నబరినా కదలింపవు! అల్లా కదలింపబడకుండా స్థబ్ధ స్థానాపువుమల్లె వుంటాన్ని చూసే పిచ్చనే లౌకిక నామకరణం మనం చేస్తున్నాము! వాళ్ళ దృష్టికి మనమూ పిచ్చివాళ్ళమేగా! విముక్తా నికి క్రిమికీటకాలు అసంఖ్యాకాలూ వుట్టి గిట్టి పోతున్నాయి! మనం సామాన్యంగా వంద సంవత్సరాలుంటాం మంటారు! ఉన్నది ఎక్కడో ఒకడే! సంశయ జీవులయిన అమర్త్యులు వున్నారే! వాళ్లు చచిపొయ్యేవాళ్ళేగా! వాళ్ళను ఎందుకు అమర్త్యులు అంటాం! లేకపోతే మనకన్నా కొంచెం ఎక్కువకాలం బతుకుతారు గాబోలు! అందుకే వాళ్ళు మన దృష్టికి అమర్త్యులు అయినట్లు క్రిమికీటకాల దృష్టికి మనమూ అమర్త్యులు అవుతాంగా! వాస్తవానికి దావు విషయంలో అందరూ పూర్తిగా ఓటమిని అంగీకరించారు. మృత్యుసమరం ముందు ఓడిపోయారు. మృత్యుశంఖాలు చెవులదాపున వినిపించినప్పుడు అందరూ అశక్తులే! రామవరావు లాంటివాళ్ళ మన దృష్టికి ఎలా పిచ్చివాళ్ళయిపోయారో మనమూ వాళ్ళ చూపులకు పూర్తి పిచ్చివాళ్ళమే!

రామవరావు జీవితాన్ని ఎవళ్లూ అర్థం చేసుకోలేదు. ఆ నిరంతర మానసిక లోకసంచారిని సాధారణ సంకుచిత జీవితంలో నడిపేసి నొక్కి, ఆకారం తేవాలని చూశారు! అదే వ్యతిరేకించాడు రామవరావు. వద్దనే దాలాదూరం చెప్పాడు. వాళ్లు వినలేదు! రామవరావు వాళ్లంత మూర్ఖుడుకాదు కాబట్టి ఒప్పుకున్నాడు. వొప్పుకున్నాడు కాబట్టే పూర్తిగా చెడిపోయి వికృతరూపం పొందాడు దైవమండు మూసలో తాబుజరూపాన్ని ఇరికించి పెట్టించి లేముగా!

అదే అతని జీవితంలో విలువైన మార్పు తెచ్చింది. ఎవళ్ళు తెలుసుకోలేక పోయారు! తెలుసుకున్న వాళ్ళనూ పిచ్చివాళ్ళంటారేమో నని భయపడి బయటకు చెప్పలేదు! అప్పుడు రామవరావు "రోజులంతా పెండ్లి ఇంతకోసం ఏ పరమార్థ సాధన విమిత్తంగా ఎగబడుతున్నారో తెలీకుండా ఉంది," అన్నాడు. అదే పెండ్లి నాడు అన్నది.

పెండ్లయిన తరువాత తండ్రి పిలుచుకపోయాడు. మరో విషయం! ఇందాకనే చెప్పడం మరచిపోయాను! రామవరావు మంచి చిత్రకారుడు. ఏం? ఎందుకిలా ఆశ్చర్యపడతావ్! అద్భుతంగా బొమ్మలు వేసేవాడు. ఉమాశంకరులు వేశాడు రవివర్మ బొమ్మలకు పన్నెబూ చిన్నెబూ దిద్దగలిగేట్లున్నాయి! ఆ బొమ్మ నాకు ఇస్తూ ఓ మాట అన్నాడు రామవరావు.

'ఆడవాళ్ళకు, మరీ ముఖ్యంగా పెండ్లంపెట్టి ఎంత పిచ్చో పార్వతి జీవితంలో మంచి ఉదాహరణం ఉండనే ఉంది రుక్మిణీ జీవితంకన్నా! పిర తిరుగుబాటు చేసి ది అనుచూ, నిరూ గారీ కూడా మానివేసి తనమే! అంటే అనే బిరుదు తెచ్చుకుంది! అదంతా ఎందుకూ? ఏం వాడాలీం దుకూ? పెండ్లి చేసుకునేందుకు! ఛీ! ఈ మాట పెద్దవాళ్ళదగ్గిరా అంటే వాళ్లి కాస్త ధ్యానముద్రలోంచి బయటపడి అల్లా గదిలోకి(బయలుదేరి పడిపడు పెడుతుతా తింటాడు! లంకారయుతంగా సమాధానిస్తారు! శివశక్తి మహత్తరమైన లయశక్తిని భరించేందుకు తపస్సు చేయమంటే పీల్లేదని! అది కాస్త కోణాన్నుండి చూస్తే అవునిస్తుందేమో? ఆ తపస్సంతా మరో విషయంలో వినియోగిపెడితే ఎంత బావుండేది?'

'మీలా బొమ్మలు గీచి ఉంటే....'

'ఏం అతంకన్నా చాలా నయం!' అన్నాడు.

గంభీరంగా! ఆ మానవుడి దృష్టిలో పెండ్లంటే అంత చిన్నచూపు ఉండేది! వా త్రైపరూ రామవరావును అర్థం చేసుకునేందుకు కొంచెమేనా ప్రయత్నం చేయలేదు. వాళ్ళదారికి బలవంతంగా, కసాయి గిడ్డంగికి లాక్కుపోతున్న వస్తువులా ఈడ్చుకు పోయారు! అదో ప్రత్యేకమైన సైప! అల్లాంటి ప్రత్యేకమైన వాళ్ళు అక్కడక్కడా దొరుకు తారు తగిని ప్రయత్నంచేస్తే!

ఇక్కడ రామవరావు జీవితం పూర్తిగా మారిపోయింది. జీవిత నాటకంలో త్రైమాక్సు బాంటిది ప్రవేశించింది.

ఇరవై నాలుగంటబూ బొమ్మలుగిస్తూనో, లేక గణితంతో కుస్తీ పడుతూనో ఉండేవాడు. గలగల పారుతున్న సెలయేరులో మునిగి లేనట్లు స్వచ్ఛమూ, నిర్మలమూ అయిన రామవరావు హృదయాంతరాళం ముత్తంపల్లే తళతళలాడుతూండేది. నవ్యధవళత్వంతో విగ విగిలాడుతూండేది.

మోడలీకోసం కొందరు వస్తుండేవాళ్ళు! అదంతంలేదు మనస్సుతో, దీక్షిగా బొమ్మలు వేస్తుండేవాడు, చలించే వస్తువులు దగ్గిరా ఉంచుకొని! ఓ విధంగా రామవరావువాటికి అతీతుడయాడు. ఆ చలించజేసే వస్తువులతని ముందు వ్యర్థమైనాయి.

ఎన్నడూ లేంది, వింతల్లికి రామవరావు బొమ్మలంటే ఇష్టమైనాయి. ఆమాట అనేకన్నా ముసలాయనతో తుడుగు జోడూ లేని నమ్మబందంతో, కుంచితమైన వాంఛా జీవితంతో హృదయంలిండా చీకట్లు పెంచుకున్న ఆమెకు క్రొత్త అనుభూతులు రేకెత్తాయి. వస్తువుగా రామవరావును గుర్తించడం చేతనే ఇష్టమైనాడు అంటే బావుంటుంది, వాస్తవికపు పొలిమేరలు తొక్కి నట్లవుతుంది. బాగా అర్థమూ అవుతుంది.

ఆమె చిత్రాంగి వేషం ధరించింది. అదామెకు సులభమే. అచ్చంగా సారంగదరుడే అయ్యాడు రామవరావు! అసలు రామవరావు ఆ విషయం తెలుసుకోలేక పోయాడు. తమకు మల్లె వరులనూ అనుకుని ఊహించడం అసాధ్యతరమైన విషయం. బాగా తోమిన దర్పణం మల్లె తళతళ లాడుతున్న అతని మనస్సు మలినం కాలేదు. కానీ పెండ్లయింది చిత్రకారుడూ! కళాకారుడూ?

రామవరావును నేను మహా పురుషుడంటాను. ఉత్తర దక్షిణ ధ్రువాలను ముడేసాడు. క్రోధాన్ని కరుణలో ముంచాడు. తిండి పెట్టకుండా తరిమేసిన తండ్రిని వల్లెత్తుమాట అనలేదు. రెండో పెండ్లి చేసుకుని అంతా ఆమెకు రాసి ఇచ్చిన దానికి అనలేదు. తమ్ముడు కోసంతో ఉడికిపోతూ కర్ర తీసుకుని వచ్చారు. కాదంతంగా, నీవు సంపాదిస్తున్నావు! దాంతో నీవు స్వయం పోషకుడుగా ఉండలేవు! విత్రార్థితమైన శరణం రాలేదనీ అది అనుభవానికి రాలేదనీ విచారించడం ఎందుకూ! అన్నాడు రామవరావు! తమ్ముడు నిళ్ళబ్బంగా వెళ్ళిపోయాడు. హింసలో అహింసను ఏకాముకు తోడాడు. విషంలో అమృతం సాధించాడు. స్వీయ ధర్మాలు తూచి తప్పకుండా అనుసరించాడు అందుకే నేను మహాపురుషుడంటాను!"

శేఖరం ఉద్రేకంతో గడగడ వణికిపోతూ రెండు నిముషాలు ఆగాడు. రంగారావు బుద్ధుడిలా చలనం లేకుండా ఉన్నాడు. టేబులు మీద రెండు కాఫీ కప్పులూ చప్పగా చల్లారుతున్నాయి!

"చూసావ్? ఓ నాడు బొమ్మ గీయమంటూ పినతల్లి వచ్చింది. తల ఎత్తకుండా అక్కడ మోడలీ ఏదవేసి పొండి" అన్నాడు! రామవరావు ఆడిగింది. ఫోటో మాత్రమే. కాముకత్వ పరవశమైన ఆమె అతన్ని అర్థం చేసుకోలేదు. పరాయి మనిషిని అర్థం చేసుకునే తన సొంత కండ్లతోనే అయితే విషమించడం తప్పలా కుంటలేదు. తన కంత్రు రంగు రంగుల లోపెరుగులు దిగుతూ పెక్కిలర్ బొమ్మలు కండి ముందు సాష్టాంగం చేస్తుంది అనుకుంటా ఆ కండ్లకు ఉన్న దోషాలు. దోషాలు చేసే ఇంద్రజాలాలు! ఆత్మహత్యతో దే ఎగ్గిం త్రోవ!

ఆమె మోడల్ సీటు మీద కూర్చుంది. తన లంకారాలు తీసి వేస్తూ ఆమె మాట్లాడుతూ ఉంటే, ఆ మాటలు వినకుండా ఆ మనిషి ఆమెను చూస్తూ ఉండిపోయాడు. దిగ్భ్రాంతు డైపోయాడు. ఆశ్చర్యంతో నోట మాట రాలేదు. కండ్లలో చలనత్వం లోపించింది. అచేతనంగా శిలాకృతితో నుంచుండిపోయాడు.

సిగ్గుతో ఓరగా చూస్తూ ఆమె హెచ్చరించింది. "హూ వెయ్యండి! ఎందువల్ల చూస్తారు?" ఆమె తృషార్త నేత్రాలు అవిద్యాదనంగా సహజ సుందరంగా ఉన్న తనవొళ్ళు మీద వరి పులకలు నింపాయి! పారవశ్యంతో శరీరం తేలిపోయింది! ఎందుకో ఆరాటపడుతూంది! కాళ్ళు దేనికోసమో పరుగెత్తాయి! సాచుకున్న హస్తాలు దేన్నో ఆకర్షించుకున్నాయి! కండ్లు మూతలు పడ్డాయి!!

రామవరావు చలించలేదు. అతడిలో జీవిత్వం ఎక్కడికోపోయింది! అతని లోని జీవనశక్తి ఎక్కడకు విక్రమించిందో అమెకు తోచలేదు.

భోగ రాజరాజి ఒక్కసారి గుప్పున మండినట్లు మరుగుపడినజ్వాలనశక్తి, జీవనసత్వమూ మేల్కొన్నాయి! కండ్లు రెండూ రెప రెపలాడుతూ అర్థంగాని విషయాన్ని అర్థంచేసుకున్నాయి! గంభీరంగా బయటకు నడచి వెళ్ళిపోయాడు.

తల్లిలాంటి పవిత్ర స్థానంలో వున్న వస్తువును అపవిత్రం చేసేందుకు మానవ సహజమైన విలువలు దాపవి ఏ వ్యక్తి సాహసిస్తాడు? ఆ మర్మం అతని జీవిత కోణాన్నే మార్చింది! రామగిరే వదలాడు! ఎవ్వర్నో ఆ విమువంలో అవుతుగా అతనికి అవుపడలేదు. వివేకమూ, ఆసంధ్యస్థయమూ అతన్ని నొక్కివేసి ఈ రూపుతెచ్చింది! సామాన్య మానవ పొలిమేరలు అతన్ని తరిమింది!! ఎక్కడకు వెళుతున్నాడో అతనికే తెలీదు!!

మేనమామ బాలా అవస్థపడ్డాడు. కాళ్ళ పారాణి తడారని వైవాహిక జీవితంలో లేచిన పెనుతుఫాన్లు అణచి, మళ్ళీ కూతురుజీవితం పలవంతమూ, సారవంతమూ చేయాలని బాలా ప్రాత్రయపడ్డాడు పరితం అవుపడలేదు. గాల్లో పెట్టిన ప్రమిదలా ఆకాశంలో వెలిగించిన కాంతిక దీపంలా ఆమె జీవితం రెపరెపలాడుతూ కొట్టుకులాడుతూంది ముక్తి కోసం!!

మానవుడి కష్టాలు బరిశాయంటే, అంతకు ముందు ఉన్నా, లేకున్నా దైవశక్తి అమాంతంగా వచ్చివడుతుంది. అసలుకష్టాలేకాకుండా, దైవశక్తి పేరుతో వ్యయంగా తెచ్చుకున్న కష్టాలూ జోడించి గిలగిల్లాడుతారు! క్రొత్తగా కల్పించి తెచ్చుకున్న కష్టాలతో బాధపడుతూ, ఓవిధమైన ఆత్మక్షోభిని పొందుతారు. దాంతో కాస్త నిట్టూర్పు విడిచే అవకాశం కలుగుతుంది రామవరావు భార్యకూ, అదే శక్తితో మందులకు లొంగని అతని శారీరం కుదుర్చుకోవాలని తాపత్రయ పడింది.

గుడ్డి నమ్మకాలున్నంత మాత్రాన, భక్తి పేరుతో ఇంకా ఎక్కువ కష్టాలు కొని తెచ్చుకున్నంత మాత్రాన, లాభం కన్నా నష్టమే ఎక్కువ కలుగుతున్నా భారతదేశం అనాదినుండి దానికే అలవాటు పడింది! ఆయన భార్యా ప్రతాలనీ, నోములనీ, నోచున్న ప్రతివాడు చెప్పిన దల్లా ఓపిగ్గా ఆచరించింది. వాళ్లు విధించిన కష్టాల కంతా ఓర్చింది! ఏంలాభం? కామాక్షమ్మకు ప్రదక్షిణాలు చేస్తూ సూర్యోదయాత్పూర్వం స్నానం చేసేందుకు నదిలోకి వెళ్ళి కాలు జారి పడిపోయింది!! ఆమె నాటకంలో ఒక్క సుఖ సన్నివేశమయినా లేదు!! అది ఘోరమైన ట్రాజెడీ! మనుషులు జారి పడుతున్నా నదీమతల్లి ఆమె చెరుకు అంతం కూర్చి పెట్టింది!

అది విని రామవరావు వకవకా నవ్వారు, "విముక్తి అనేది ఏదో విధంగా పొందడం మంచిదే! బతికి పొందలేనీ, అందుకోలేనీ, శాంతి సౌఖ్యాలు దవిపోయున్నా పొందడం వాంఛనీయమే!!" ఇది ఆ వేదాంతి వ్యాఖ్యానం భార్య మరణం గూర్చి.

ఆమె విషాద చరిత్ర అట్లే ముగిసిపోయినా తల్లిదండ్రులు, మరేం కష్టాలు దూరం కోసం బతికివున్నారో తెలీదు! మన రామవరావు చరిత్రకు అంతిమాధ్యాయం ఎప్పుడు ఎట్లా లభించి భరితవాక్యం వినిపించి, ఈ పాత్రకు విశ్వనాటక రంగంనుండి ఉపసంహారం జరుగుతుందో అనూహ్యంగా ఉంది.

"రామవరావు ఎక్కడ ఉంటాడు?"

ఆర్తిమైన నేత్రాలు ఎక్కడకు తిప్పుకుంటూ రంగారావు ఆప్రయత్నంగా అడిగాడు.

"ఆయన కెందుకూ ఆలోచనలూన్నాయిగా! వాళ్ళనే బతుకుతారు! సోళ్ళ మీదా పూలు అంగుళం పొడువున వున్నాయి! వాటిని చూస్తూ మురిసిపోతారు! తమ్ముడి ఇంట్లో లేకపోతే తగణితంతోనే కడుపు నింపుకుంటాడు!

శేఖరం నాలుగు నిముషాలు నిశ్శబ్దంగా వున్నాడు. అతని హృదయం మమతలోంచి పుడుతున్న వేదాంతంతో నాటకుపోయింది! రంగారావుకండ్లల్లోకిసూటిగాచూస్తూఅన్నాడు. "ఈ పావుపోయినా ఆయన చదరంగ వినోదాని కేమీ తక్కువ ఉండదు! దీనికెందుకు విభ్రాంతి ప్రసాదించాడో అర్థంగావడంలేదు. మరే అంతర్భాటకం కోసం యిలా ఉపేక్ష చేస్తున్నాడో తెలీకుండా ఉంది." అంటూ శేఖర్ బిగ్గరగా నిట్టూర్చాడు! కాఫీకప్పు నోటి దగ్గర పెట్టుకున్నాడు. అవి చప్పగా చల్లారిపోయాయి బాలా సేపటి క్రితమే!

"అంతే! అంతే! కారణం లేందీ కార్యం లేదుగా! "సర్వరు మళ్ళీ రెండు వేడి కాఫీ కప్పులు బల్లమీద ఉంచిపోయ్యాడు నవ్వుతూ" ఉభయులూ పేమెంట్ మీద పండ్ల గంధ వాళ్ళమధ్యూ గంభీరంగా కాఫీ తాగుతున్నారు!!! విషాద భావాలతో హృదయం నింపుకొని, కాస్తకాస్త దాన్ని కండ్లలోంచి విడజల్లుతూ కూర్చున్నారు. హృదయ భావాలు నేత్రాలే మార్చాలయినట్లు బుజాలు పుచేస్తూ ఉండిపోయారు. ఆ ధ్యానంతో ఆవేసు గొడవలు పూర్తిగా మరచిపోయారు!!!

చేనేత సహకార సంఘాలకు ఋణ సహాయంలో లోపాలు

చేనేత సహకార సంఘాలలో చేరి వున్న మగ్గములకు పూర్తి పని కల్పించుటకై పెట్టుబడి క్రింద ప్రభుత్వం ప్రకటించిన ఋణ సహాయం పైకి ఎంతో వుదారంగా కన్పిస్తూ వున్నప్పటికీ, ఋణ సహాయాన్ని పొందడానికి ప్రభుత్వం విధించిన షరతును బట్టి 100 కి 10 సంఘాలకు కూడా ప్రభుత్వం ప్రకటించిన ఋణ సహాయము అందడానికి వీలులేకుండా పోతుంది.

సహకార సంఘాలలో చేరివున్న మెంబర్ల మగ్గము 1 కి రు 100/- ల చొప్పున ఋణ సహాయం చేస్తానంటున్నది ప్రభుత్వం. కాని యీ ఋణ సహాయం పొందడానికి 1951-52, 1952-53, 1953-54 సంవత్సరములలో పరగా ఆ సంఘం నష్టముతో నడిచేసి వుండాలని షరతు ఒకటి వున్నది. సాధారణంగా చేనేత వస్త్ర వ్యాపారములో గిరాకీ, మందములు అన్నిచోట్ల ఒకేరీతిగా వుంటవి. 1951-52 సంవత్సరంలో పూర్తిగా మాంద్యం రావికారణన చేనేత సహకారసంఘాలలో 100 కి 95 సంఘాలవరకు కొద్దిపాటి లాభంతో నడిచేసినవి. ఈ లాభం పేలసంఖ్యలో కాకుండగా, వందలు, వందలలో మాత్రమే వున్నట్లు 1951-52 సంవత్సరంలోని చేనేత సహకార సంఘాల ఆడిట్ రిపోర్టుల వల్ల ఋజువు అవుతున్నది. అయినప్పటికీ యీ సంఘాలు పైషరతు కారణంగా ప్రభుత్వ ఋణసహాయానికి అర్హం కాకుండా పోతున్నది. 1951-52 తరువాత గడచిన 2 సంవత్సరాలు చేనేత వస్త్రముల విడుదలలో విపరీతమైన మాద్యం ఏర్పడి వేలకొలది రూపాయల నష్టంతో సంఘాలు నడిచేసినవి. యీ విపరీతమైన నష్టాల వల్ల అంతకుముందు సంఘాలు గడించిన లాభాన్నే గాక, సభ్యుల పేరు ధనమును కూడా నష్టపడిన సందర్భములు కూడా అనేకములు వున్నవి. ఈ కారణం వల్లనే 1952-53, 1953-54 సంవత్సరములలో చేనేత సహకార సంఘాలు, వాటిలో నడిచేయు సభ్యులకు నడిచి చెప్పలేని స్థితిలోనికి వచ్చినవి.

సంఘాలు యిట్టి ఆర్థిక దుస్థితిలో వుండగా సహకార కేంద్ర బ్యాంకులు, సంఘాలకు అప్పులు మంజూరు చేయలేదు. కాగా లోగా వున్న బాకీలైన సంఘాలను ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పరిస్థితులిట్ల క్లిష్టదశలో వున్నవని తెలుసుకొని కూడా ప్రభుత్వం 1951-52 లో సంఘాలు నష్టంలో నడిచేసి వుండాలనే షరతు పెట్టడంవల్ల రమ్మని పిలిచి, తలుపు మూసినట్లు అయినది. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో వున్న 118 ప్రాథమిక సహకార సంఘాలలోను ప్రభుత్వం విధించిన షరతులవల్ల సంఘాలలో చేరివున్న పాత మగ్గాలకు ఋణ సహాయాన్ని పొందడానికి అర్హమైనవి కేవలం 8 మాత్రమే తేలినవి. ప్రభుత్వం ఋణసహాయం పొందడానికి పెట్టిన షరతులలో మరికొకటి పెన్సు ప్రణాళిక క్రింద క్రొత్తగా మగ్గాలను సంఘంలో చేర్చుకొనుండా వున్నదై వుండాలనేది. 1952 సంవత్సరంలో ప్రభుత్వం అసలు పెన్సు ప్రణాళికను తయారుచేసింది. ఈ ప్రణాళిక క్రింద మగ్గాలకు పెట్టుబడి ఋణం యివ్వడమనుట కేవలం అసందర్భంగా వున్నది. అంతేగాక యీ ఋణ సహాయం పొందే సంఘాలు సభ్యుల పేరు ధనాన్ని నష్టపడకుండా వుండాలని మరొక షరతుకూడా వున్నట్లు తెలుస్తున్నది. 1952-53, 1953-54 సంవత్సరాలలో చేనేత వస్త్ర విక్రయంలో ఏర్పడిన పరిస్థితులే లేని దారుణమైన మాంద్యములో ఎంతో ఆర్థికపుష్టిగలిగిన సంఘాలే నష్టపడి, నడిచేయలేని స్థితిలోనికి నచ్చినప్పుడు కొత్తగా స్థాపించబడిన సంఘాలు వ్యాపారములో వచ్చిన నష్టంవల్ల అందులోని సభ్యుల పేరు ధనంకూడా కొంత కోల్పోవడంలో ఆశ్చర్య మేమున్నది. ఇండియా పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు, చేనేత సహకార సంఘాలలో మగ్గాలకు పెట్టుబడి నిమిత్తం ఋణసహాయం చెయ్యడానికి ప్రభుత్వము ఎంతో కృషి చేస్తున్నదని, మగ్గానికి రు 300 ల వరకుకూడా పెట్టుబడి ఋణ మివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రకటనలు చేస్తున్నా రేగాని తీరా మగ్గానికి ఒక వంద రూపాయలు పెట్టుబడి అయినా కనీసం సహకార సంఘాలలోని మగ్గాలకైనా అందించలేక పోతున్నామనే సత్యాన్ని గ్రహించుటలేదు. ఇది యిట్లుండ చేనేత సహకార సంఘాలలో నడిచేయు మగ్గాలకేగాక, యితర వస్త్రోత్పత్తిదారులవద్ద నడిచేయు మగ్గములకుకూడా పెట్టుబడి ఋణం యిస్తామని యిటీవల ప్రభుత్వం విశ్వసించినట్లుగా తెలుస్తున్నది. చేనేత పరిశ్రమకు ప్రభుత్వం చేయవలసిన సహాయములలో పెట్టుబడికి సంబంధించినది ఒక భాగము మాత్రమే. దీనికికూడా ఎన్నెన్నో షరతులు విధించి చివరకు, ఆ పెట్టుబడి ఋణసహాయంకూడా సరిగా మగ్గాలకు అందని ఎవేవో క్లిష్టమైన నిబంధనలు పెట్టుటవల్ల ప్రయోజన మేమీ వుండదు.

ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం వారు ప్రకటించిన 1953-54 సంవత్సరాలకు పరిపాలన వివేదికను పరిశీలిస్